


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, అక్టోబర్ 24, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## భయపెట్టాలని చూస్తే భయపడతామా?

**నేనూ నోటీసులతోనే బదులిస్తా.. కేటీఆర్ సుద్దపూసేమీ కాదు: సంజయ్**

**కేసీఆర్, కేటీఆర్ ఆరోపణలు చేస్తే రాజకీయం**

**మేం మాట్లాడితే పరువుకు భంగమా?: రాణి రుద్రమ**



హైదరాబాద్, అక్టోబరు 23 : "నాకు లీగల్ నోటీసులు ఇచ్చి భయపెట్టాలని చూస్తే భయపడేది లేదు, రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తుంది. ఈ తాటాకు చప్పుళ్లకు భయపడను" అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్.. తనకు లీగల్ నోటీసులు పంపడంపై సంజయ్ స్పందించారు. తనకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారన్న విషయాన్ని మీడియాలో చూసి

(మిగతా 2వ పేజీలో)



## ఒకట్రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలతాయి!

**ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి సహా 10 అంశాల్లో చర్యలు**

**ప్రధాన నేతలకు షాక్ తప్పదు పూర్తి ఆధారాలతో ఫైళ్లు సిద్ధం**

**తప్పు చేసింది ఎవరైనా విడిచిపెట్టం**

**దక్షిణ కొరియాలో రెవెన్యూ మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు**

## సిమెంట్ ఫ్యాక్టరీ మాకొద్దు..

**'గో బ్యాక్ అంబుజా'.. ప్రజల ఆందోళన**

**నిరసనల మధ్య ప్రజాభిప్రాయ సేకరణ**

**యాదాద్రి జిల్లా రామన్నపేటలో ఉద్రిక్తత**

**తరలివచ్చిన పరిసర గ్రామాల రైతులు**

**అదనపు కలెక్టర్‌ను అడ్డుకున్న జనం**



యాదాద్రి/నల్లగొండ, అక్టోబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమను నెలకొల్పవద్దంటూ ప్రజలు ముక్తకంఠంతో స్పష్టంచేశారు. 63.8 ఎకరాల్లో ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో బుధవారం రామన్నపేటలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రజల ఆందోళన, వారిని నిలువరించేందుకు పోలీసుల ప్రయత్నంతో ఉద్రిక్తత ఏర్పడింది. తమ ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని, 'అంబుజా గో బ్యాక్' అంటూ ప్రజలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. సమీపంలోని 10 గ్రామాల నుంచి యువకులు, మహిళలు, రైతులు ట్రాక్టర్లు, మోటారుసైకిళ్లపై తరలివచ్చి నిరసన తెలిపారు. కాలుష్యకారక సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తే చేతి, కుల వృత్తులు, వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. సదస్సుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు వెళ్లిపోవాలని స్థానికులు నినాదాలు చేయడంతో వారు తిరుగుముఖం పట్టారు. సదస్సు ముగిశాక అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.బెన్‌షాలోంను ప్రజలు అడ్డుకున్నారు. ఫ్యాక్టరీని నెలకొల్పబోమని

(మిగతా 2వ పేజీలో)



## మీలో ఒకరిగా ఉంటా!

**35 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. 17 ఏళ్ల వయస్సులోనే ప్రచారం చేశా**

**మీరు నా సోదరుడికి అండగా నిలిచారు.. నాకు అవకాశం కల్పిస్తే ఎంతో గౌరవం**

**వయనాడ్ ప్రజలకు ప్రియాంకా గాంధీ విజ్ఞప్తి.. వయనాడ్‌లో నామినేషన్ వేసిన ప్రియాంక**

**భారీ రోడ్డు షోతో నామినేషన్.. పాల్గొన్న సోనియాగాంధీ, రాహుల్, సీఎం రేవంత్, భట్టి**

వయనాడ్, అక్టోబరు 23: తనను గెలిపిస్తే మీలో ఒకరిగా.. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని వయనాడ్ ప్రజలకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా హామీ ఇచ్చారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల బరిలో దిగిన ఆమె బుధవారం భారీ రోడ్డుషో నిర్వహించి నామినేషన్ వేశారు. తద్వారా ప్రత్యక్ష ఎన్నికల్లోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా తనకు ఘన స్వాగతం పలికేందుకు హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర పార్టీ సీనియర్ నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. ప్రియాంక తన ప్రసంగంలో రాజకీయాల్లో తనకు 35 ఏళ్ల అనుభవం ఉందని పేర్కొన్నారు. 17 ఏళ్ల వయస్సులోనే తన తండ్రి దివంగత రాజీవ్‌గాంధీ కోసం 1989లో ప్రచారం చేశానని చెప్పారు. బీజేపీ నుంచి వయనాడ్ ఉప ఎన్నికల బరిలో దిగిన నవ్య హరిదాస్.. ప్రజలకు ప్రాతినిధ్యం వహించడంలో ప్రియాంకకన్నా తనకు ఎంతో అనుభవం ఉందని వ్యాఖ్యానించిన నేపథ్యంలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడినప్పుడు తాను ఇక్కడికి వచ్చానని, అప్పుడు తాను కలుసుకున్న వారందరూ బాధితులకు సాయం చేసినవారేనని ప్రియాంక తన ప్రసంగంలో తెలిపారు. వారి ధైర్యం తనను కదిలించిందన్నారు. మీలో ఒకరిగా, మీ కుటుంబసభ్యురాలిగా ఉండడం తనకు గౌరవం, అదృష్టం అవుతుందన్నారు. ప్రపంచమంతా తన సోదరుడు రాహుల్‌కి వెన్ను చూపినప్పుడు వయనాడ్ ప్రజలు అండగా నిలిచారని పేర్కొన్నారు. "మీ సమస్యలపై పోరాడతాను, ప్రతి ఒక్కరికి అండగా ఉంటాను" అని చెప్పారు. కేంద్రంలో బీజేపీ పాలనను

(మిగతా 2వ పేజీలో)

### రాజకీయ కక్షసాధింపులో భాగంగానే..

## కొండా సురేఖ దిగజారుడు వ్యాఖ్యలు

**పబ్లిసిటీ కోసమే అవాస్తవ ఆరోపణలు.. వ్యక్తిగతంగా నాకు, పార్టీకి తీవ్ర నష్టం**

**ఆమె వ్యాఖ్యలు ఆవేదనకు గురిచేశాయి.. నాంపల్లి కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం**

**తదుపరి విచారణ 30కి వాయిదా.. బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసు**

**నేనూ నోటీసులతోనే బదులిస్తా.. కేటీఆర్ సుద్దపూసేమీ కాదు: బండి సంజయ్**



హైదరాబాద్, అక్టోబరు 23 : రాజకీయ కక్షసాధింపులో భాగంగా.. సమాజంలో తనకున్న పేరు ప్రతిష్ఠలను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే మంత్రి కొండా సురేఖ తన గురించి దిగజారుడు వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. పబ్లిసిటీ కోసమే ఆమె అవాస్తవ ఆరోపణలు చేశారని.. అవి వ్యక్తిగతంగా తనకు, తన పార్టీకి తీవ్ర నష్టం కలిగించాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ నెల 10వ తేదీన నాంపల్లిలోని ప్రత్యేక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ కోర్టులో కొండా సురేఖపై వేసిన క్రిమినల్ పరువు నష్టం దావా కేసుకు సంబంధించి.. కేటీఆర్ బుధవారం కోర్టుకు వచ్చి వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసులో సాక్షులుగా ఉన్న బీఆర్ఎస్ నాయకులు

(మిగతా 2వ పేజీలో)



## జీనోమ్ వ్యాలీలో బయోప్రాసెస్ సెంటర్

**థెర్మో ఫిషర్ సైంటిఫిక్ సంస్థ ప్రకటన**

**శ్రీధర్‌బాబు సమక్షంలో ఎంవోయూ**

**గంగారెడ్డి హత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టబోమన్న మంత్రి**

**'ముఖాముఖి'లో ఫిర్యాదుల స్వీకరణ**

హైదరాబాద్, అక్టోబరు 23 : అమెరికాకు చెందిన థెర్మో ఫిషర్ సైంటిఫిక్ సంస్థ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 'బయోప్రాసెస్ డిజైన్ సెంటర్ (బీడీసీ)'ను నెలకొల్పబోతోంది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కంపెనీ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. 10 వేల చదరపు అడుగుల నిర్మిత స్థలంలో 2025 తొలి త్రైమాసికంలో డిజైన్ సెంటర్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు. బీడీసీ ఏర్పాటుతో స్థానిక ఫార్మా, లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. జీనోమ్ వ్యాలీ మూడో దశ విస్తరణ పనులు చురుకుగా

(మిగతా 2వ పేజీలో)

## పరిహారమిచ్చాకే కూలుస్తున్నారా?

**మూసీ నదీ గర్భంలోని ఇళ్లపై సర్కార్‌ను ప్రశ్నించిన హైకోర్టు**

**చట్టప్రకారం చర్యలు తీసుకున్నాకే కూల్చివేత చేపడుతున్నామన్న ఏజీ**

**ముందుగా నోటీసులు కూడా జారీ చేస్తున్నామని వివరణ**

**ఈ వివరాలను నమోదు చేసుకున్న ధర్మాసనం**

**కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి, హైడ్రాకు ఆదేశం**

**విచారణ 3 వారాలకు వాయిదా**

హైదరాబాద్: 'మూసీ నదీ గర్భం (రివర్ బెడ్)లో నిర్మాణం చేపట్టారంటూ మార్కింగ్ చేసిన ఇళ్లను పరిహారమిచ్చాకే కూలుస్తున్నారా? నోటీ సులు జారీ సహా చట్టప్రకారం అనుసరించాల్సిన ప్రక్రియను పాటిస్తున్నారా?' అని రాష్ట్ర ప్రభుత్వా న్ని హైకోర్టు ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) ఇమ్రాన్‌ఖాన్ సమాధానమిచ్చారు. పరిహారంపై నిర్వాసితులతో మాట్లాడి, వారు సమ్మతించిన తర్వాతే ఇళ్ల కూల్చివేత చేపడుతున్నామని కోర్టుకు వివరించారు. ఏఏజీ చెప్పిన అంశాలను నమోదు చేసుకుంటున్నట్టు పేర్కొన్న ధర్మాసనం.. తదుపరి విచారణను



(మిగతా 2వ పేజీలో)

# హారిక - హన్సిక ఘనంగా 17వ జన్మదిన వేడుకలు

### చిరు కానుకలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు






కర్మన్ ఘాట్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : కర్మన్ ఘట్ నిర్మల నగర్ లో హన్సిక-హారిక 17వ జన్మదిన వేడుకల్ని కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు కేక్ కట్ చేసి, చిరు కానుకలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు హన్సిక- హారిక తండ్రి కల్లెట్ల నర్సింగ్ సాగర్ మాట్లాడుతూ హారిక-హన్సిక చిన్నతనం నుండి చదువులో మాత్రమే కాకుండా ప్రవర్తన నడవడిక, సమాజం పట్ల బాధ్యత తల్లిదండ్రుల పట్ల గౌరవం ,విద్యా బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం ,తోటి విద్యార్థుల పట్ల స్నేహం సహాయ సహకారాలు వంటి గుణాలను పెంపొందించుకున్నారని తెలిపారు హన్సిక- హారిక బర్త్డే కార్యక్రమంలో అక్క హైందవి, తాత గంట అంజయ్య, తల్లిదండ్రులు కల్లెట్ల నర్సింగ్ సాగర్-రేణుక, తాత నానమ్మ కల్లెట్ల బిక్షపతి-మాణిక్యమ్మ, బంధుమిత్రులు హన్సిక- హారిక స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సుకు మందకృష్ణ మాదిగ రాక

### ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలిరావాలి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 23 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న నల్లగొండ వేదికగా మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మందకృష్ణ మాదిగ కు స్వాగతం తెలియజేయాలని అన్నారు. తరంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు. ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు ఐతదని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ,రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం ఐతదని మాదిగలు ఎంతో సంతోషించారు కానీ రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు. విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదని ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువానా అని మల్లిఖార్జున్ ఖర్గే ,కొప్పుల రాజు ను చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడు మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 29న జరిగే మాదిగల ధర్మ యుద్ధం సదస్సును మాదిగ మాదిగ ఉప, ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# రాజేంద్రనగర్ లో వ్యవసాయ వరి వంగడాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్న మిర్యాలగూడ రైస్ మిల్లర్లు



మిర్యాలగూడ , అక్టోబర్ 23:-(వార్తమిర్రర్) : హైదరాబాదులోని రాజేంద్రనగర్ ఐసిఏఆర్ -ఐఐఆర్ఆర్, ఇండస్ట్రీ మీట్,ఐసిఏఆర్ డైరెక్టర్. డాక్టర్ ఆర్ ఎం సుందరం. అఖిల భారత వ్యవసాయ శాస్త్రవేత్తలు, అతిథులు రైస్ మిల్లర్స్ సౌత్ ఇండియా అసోసియేషన్ అధ్యక్షులు తూడి దేవేందర్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, తెలంగాణ రైస్ మిల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు ఐసిఆర్ వారు నూతనంగా ప్రవేశపెట్టే వరి వంగడాలను, పొలాలను పరిశీలించారు. సౌత్ ఇండియా రైస్ మిల్ ఇండస్ట్రీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మిల్లర్స్ సూచనలు చేస్తూ రాష్ట్రంలో పండించే వాటిలో 75శాతం సన్నధాన్యం ఉత్పత్తి అయ్యేవిధంగా ఏర్పాటు చేస్తూ విత్తనాభివృద్ధికి తోడ్పడుతూ తక్కువ కాలంలో ఉత్పత్తి అయ్యేవిధంగా దానిని రూపొందించి ఏ తెగుల్ల బారిన పడకుండా అధిక దిగుబడి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తే రాష్ట్రానికి కావలసిన బియ్యం మొత్తం సన్నవాటినే కోరుకునే అవకాశం కలదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంతో పాటు భారతదేశంలో సన్నబియ్యంని కోరుతున్నారు నాణ్యమైన బియ్యం అడుగుతున్నారు కొనుగోలు చేయుచున్నారు. దేశ విదేశాలలో కూడా మన సన్న బియ్యం చాలా డిమాండ్ ఉన్నదని ఉత్పత్తులను ఎక్కువ శాతం దిగుబడి వచ్చే సన్నారకాలకు సంబంధించిన సీడ్స్ ని ఏర్పాటు చేసే విధంగా చేయాలని దాని ద్వారా రైతుకు, వినియోగదారులకు కానీ అందుబాటులో అన్ని ఉండేవిధంగా ఉంటాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్నంలో ప్రోటీన్ లేదని షుగర్ వస్తుందని తగ్గించారు. దాన్ని తగ్గట్లుగా దానికి సరిపడ ప్రోటీన్లు వచ్చే విధంగా సైంటిస్టులు దాన్ని తయారు చేయించి అందరూ కనీసం ఒక పూటైనా కానీ తప్పనిసరిగా అన్నం తినే విధంగా చూడాలని సైంటిస్టులకు తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో వివిధ రకాల వరి సన్న రకాలు దొడ్డు రకాలు వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించినందుకు ఇండియన్ ఇనిస్ట్యూట్ రీసర్చ్ టెక్నాలజీ వారికి ధన్యవాదాలు తెలిపారూ. సౌత్ ఇండియా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు తూడి దేవేందర్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు. కర్నాటి రమేష్, రంగినేని నవీన్, జుగుల్ కిషోర్, అశోక్ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ మంచికొండ నరసింహ, మిల్లర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్పన్ స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

ఎల్బీనగర్, 23 అక్టోబర్ : వనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్పన్ స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బచ్పన్ స్కూల్స్ రీజినల్ డైరెక్టర్ కె. రూపా రెడ్డి, బచ్పన్ స్కూల్ ప్రిన్సిపల్ కల్పవల్లి లు జ్యోతి ప్రజ్వలన చేసి పేరెంట్స్ డే వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులు హాజరైన రూపా రెడ్డి మాట్లాడుతూ పేరెంట్స్ డే వేడుకల సందర్భంగా చిన్నారి విద్యార్థులతో అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు చనువుగా ఉంటారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నానమ్మలు అమ్మమ్మలు తాతయ్యలకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి పాఠశాల యజమాన్యం బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం గ్రాండ్ పేరెంట్స్ కి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్పన్ స్కూల్ అడ్మిని బృందం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.







# పల్లాకు వినతిపత్రం సమర్పించిన జేఏవై అసోసియేషన్

విశాఖపట్నం వార్త మిర్రర్ యూట్యూబ్ న్యూస్ జర్నలిస్టులను అందరి జర్నలిస్టులు వలె గుర్తింపు రాయితీలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ తెలియజేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకి జర్నలిస్ట్ అసోసియేషన్ యూట్యూబర్స్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జేఏవై అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి, మాట్లాడుతూ ఈసీ మెంబెర్ రమేష్ చంద్ర మరియు సోషల్ మీడియా ప్లాట్ఫామ్ అయినటువంటి యూట్యూబ్ వేదికగా చేసుకొని దాదాపు 300 మంది యూట్యూబ్ న్యూస్ ఛానల్స్ నడిపిస్తున్నామని మండలాల వారీగా జిల్లాల వారీగా నియోజకవర్గం వారిగా దాదాపు 2000 మంది పైగా జర్నలిస్టులు నిరంతరం ప్రజలు ప్రభుత్వం రాజకీయ వార్త సేకరణ చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా శ్రమిస్తున్నామని, మహారాష్ట్రలో యూట్యూబ్ జర్నలిస్టులను అక్కడి ప్రభుత్వం గుర్తించి ఒక కొత్త జీవో ద్వారా అక్రిడేషన్ కార్డులు ప్రభుత్వ గుర్తింపునించింది అదేవిధంగా రాష్ట్ర మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ మాట ఇచ్చారని కావున రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా తమ యందు దయంచి యూట్యూబ్ జర్నలిస్టులు అందర్నీ గుర్తించాలని, జర్నలిస్ట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం, గాజువాక అసోసియేషన్ యూట్యూబర్స్ తరపున వినతిపత్రం సమర్పించారు.



# పవర్లూమ్ కార్మికుల కూలిరేట్లు పెంచాలి

### వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీన పరచాలి

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలిరెట్లు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు బుధవారం పద్మా నగర్ మార్కండేయ గుడి దగ్గర పవర్లూమ్ వర్కర్స్ మహిళా కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికుల కూలిరేట్ల ఒప్పంద గడువు 2024 మార్చి 31 తో గడువు తీరిందని నేటికీ ఏడు నెలలు దాటినా యజమానులు కూలిరెట్ల పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. గురువారం యజమానులతో జరిగే జాయింట్ మీటింగ్లో యజమానులు ఆలోచించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రస్తుత రేట్లపై 20 శాతం పెంచాలని కోరారు. పవర్లూమ్ కార్మికులు జీవనోపాధి కోసం గ్రామీణ ప్రాంతాల నుండి నల్గొండ పట్టణానికి వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ వచ్చిన కూలి గిట్టుబాటు గాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం గడుపుతున్నారని అన్నారు. వీరికి ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, ఐదు లక్షల కేంద్ర ప్రభుత్వం మొత్తం 10 లక్షలు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లాటరీ ద్వారా ఎంపికైన వారికి మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పవర్లూమ్ మహిళా కార్మికుల పట్టణ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మూడా చంద్రకళ ఉపాధ్యక్షులు సుంకి నిర్మల కార్యదర్శి మిర్యాల శ్రీవాణి కోశాధికారి పొట్టబత్తుల పావని కార్యవర్గ సభ్యులుగా సావిత్రమ్మ ,పసునూరి లలిత, సంగేమ్ లక్ష్మమ్మ, యాకూబి, పున్న శ్రీలక్ష్మి తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంజి నాగరాజు, కార్యదర్శి సూరపల్లి భద్రయ్య కోశాధికారి ఎలగం ఆంజనేయులు జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం తదితరులు పాల్గొన్నారు



# బి.ఎల్.ఎఫ్. రాష్ట్ర కన్వీనర్ నూనె వెంకట్ స్వామిని అరెస్టు చేశారని, ఇది అత్యంత దారుణం.

### బి.ఎల్.ఎఫ్. రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్ తీవ్ర ఖండిస్తున్నాం..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 23 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న బిఎల్ఎఫ్ కన్వీనర్ నూనె వెంకటస్వామి హౌస్ అరెస్టు చేయడం కట్టంగూర్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ అరెస్టు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశములు అంబుజా సిమెంట్ యాజమాన్యానికి సానుకూలంగా వ్యవహరిస్తూ సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటుకు తీవ్ర ఆటంకంగా నూనె వెంకట్ స్వామిని భావించినందుని వారి కుట్ర కారణంగానే అరెస్టు చేశారని ఇది అత్యంత ప్రజాస్వామికమని ఆయన అన్నారు. పూర్తి కాలుష్య కారకమైన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రామన్నపేట పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి వీలు లేదు. ఈ సిమెంట్ ఫ్యాక్టరీ వలన శ్వాసకోశ వ్యాధులతో మనుషులు చనిపోవడం జరుగుతుంది. భూముల విలువలు పడిపోతాయి అందుకే ఏర్పాటు చేయవద్దు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని దొండపాడు నేరేడుచర్ల దామెర్చర్లలో ప్రజలు సిమెంట్ ఫ్యాక్టరీల ద్వారా వచ్చే వ్యర్థాలతో 80, 90 సంవత్సరాలు బతకాల్సిన ప్రజలు 60 ఏళ్లకే మృత్యువాత పడుతున్నారని ఈ పరిస్థితి రామన్నపేట ప్రాంతంలో ఉన్న ప్రజలకు రావద్దని ఆయన తెలిపారు. రామన్నపేట మండలం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఈ ప్రాంతంలో 70 ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే పంట ఉత్పత్తులే గాక పశువులు, మేకలు, గొర్రెలు వాతావరణ కాలుష్యంతో మృత్యువాత పడతాయని అందుకే అంబుజా సిమెంట్ వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని వెంటనే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని వెనుకకు తీసుకోవాలని తీసుకొని పక్షంలో ప్రజా సంఘాల ఏకం చేసి ధర్నా నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని దొండపాడు నేరేడుచర్ల దామెర్చర్లలో ప్రజలు సిమెంట్ ఫ్యాక్టరీల ద్వారా వచ్చే వ్యర్థాలతో 890 సంవత్సరాలు బతకాల్సిన ప్రజలు 60 ఏళ్లకే మృత్యువాత పడుతున్నారని ఈ పరిస్థితి రామన్నపేట ప్రాంతంలో ఉన్న ప్రజలకు రావద్దని ఆయన తెలిపారు. ప్రజా పోరాట సమితి పి ఆర్ పి ఎస్ సి యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారోజు సునీల్ కుమార్ రామన్నపేట కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బొడ్డు శంకర్ పి ఆర్ పి ఎస్ నాయకులు యాదయ్య మారగొని శ్రీనివాస్ గౌడ్, బీఎస్పీ జిల్లా నాయకులు గ్యార మారయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు అండగా ఉంటా

## -కల్వరీ మినిస్ట్రీస్ ఫౌండేషన్ చైర్మన్ సిస్టర్ షారోన్ -

మందమర్రి అక్టోబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి పేద విద్యార్థులకు కల్వరీ మినిస్ట్రీస్ ఫౌండేషన్ నిరంతరం అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ సిస్టర్ షారోన్ స్పష్టం చేశారు. బుధవారం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బెల్లంపల్లి, సోమగూడెం రహదారి మధ్యలోని కల్వరీ మినిస్ట్రీస్ ఫౌండేషన్ చైర్మన్ సిస్టర్ షారోన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు రూ.50,000 విలువ గల 186 భోజన ప్లేట్లు, 186 గ్లాసులు, నాలుగు గోడ ఫ్యాన్లు అందచేశారు.అనంతరం సిస్టర్ షారోన్ మాట్లాడుతూ ఏజెన్సీ మండలమైన కాసిపేటలోని అనేక గ్రామాల్లో పేదలకు తమ వంతుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, మారుమూల ప్రాంత విద్యార్థుల చదువుల కోసం అనేక సౌకర్యాలు కల్పించామని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. అనంతరం విద్యార్థులకు కావాల్సిన వస్తువులు అందించిన కల్వరీ మినిస్ట్రీస్ ప్రవీణ్,షారోన్, ఫౌండేషన్ కు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బోజన్న,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు దూడం మహేష్,ముత్తినేని రవి కుమార్,సిద్ధం తిరుపతి, దుర్గం గోపాల్,కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, కల్వరీ మినిస్ట్రీస్ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు,నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

మందమర్రి అక్టోబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,కృష్ణవేణి పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు అందించే వివిధ సేవలను పట్టణ ఎస్సై రాజశేఖర్ విద్యార్థులకు వివరించారు.పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, హిస్టరీ షీట్స్ ,స్టేషన్ లాకప్, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, డయల్ 100 వ్యవస్థ పనిచేయు విధానం, పోలీసుల ముఖ్య విధులు, పోలీస్ యూనిఫాం, ట్రాఫిక్ రూల్స్, నూతన చట్టాలు ఇతర అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా పోలీసులు రోజువారి విధుల్లో అత్యంత కీలకంగా వ్యవహరించే కమ్యూనికేషన్ విధానం వివరించి విద్యార్థులచే పోలీస్ కంట్రోల్ రూమ్ చేత మాట్లాడించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసు వ్యవస్థపై ఆసక్తి వ్యక్తపరిచడమే కాకుండా పోలీస్ వ్యవస్థ యొక్క పనితీరు గురించి తెలుసుకొని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లెనిన్ నగర్ డబల్ బెదురూమ్ లోని త్రాగునీరు సమస్య ను పరిస్కరించండి..సామిడి గోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 23 = మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని లెనిన్ నగర్ డబల్ బెదురూమ్ లోని త్రాగునీరు సమస్య ను మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, కిచన్న గారి లక్ష్మ రెడ్డిలి దృష్టికి తీసుకెళ్లిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి త్రాగునీరు సమస్య తీవ్రతను తెలుసుకొని వెంటనే స్పందించిన కె ఎల్ ఆర్ , వాటర్ వర్క్స్ ఆఫీసర్ లతో మాట్లాడి త్వరలో పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో,రవీందర్ రెడ్డి, స్వామినాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రతిరోజు ఉదయం బ్రిస్క్ వాకింగ్ తో ఎన్నో ప్రయోజనాలు: ఆరోగ్య నిపుణుల సూచన

హయత్ నగర్ యాదాద్రి వార్త ప్రతినిధి

ప్రతిరోజు ఉదయం వేగంగా వాకింగ్ చేయడంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది, గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది, రెగ్యులర్గా బ్రిస్క్ వాకింగ్ చేయడంతో అధికంగా కేలరీలు బర్న్ అవుతాయి. దీంతో సులభంగా బరువు తగ్గొచ్చు ఉబ్బకాయతో బాధేపడే వారికి బ్రిస్క్ వాకింగ్ చాలా మంచిది, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది వేగంగా నడిస్తే ఎం డార్ఫిన్లు అధికంగా రిలీజ్ అవుతాయి. దీంతో ఆందోళన, నిరాశ తగ్గుతుంది. క్రమం తప్పకుండా బ్రిస్క్ వాకింగ్ చేయడంతో రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తి శరీరానికి లభిస్తుంది, శక్తి స్థాయిలు పెరుగుతాయి ఆక్సిజన్ స్థాయిలు పెరుగుతాయి దీంతో కణాలు అన్ని ఆరోగ్యంగా మారుతాయి. కండరాలు, ఎముకలు బలంగా మారుతాయి. క్రమం తప్పకుండా బ్రిస్క్ వాకింగ్ చేస్తే బోలు ఎముకల వ్యాధి వచ్చే అవకాశం తగ్గుతుంది. నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది నిద్రలేమి సమస్యలకు దూరం అవుతారు. భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేయడంతో జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది వేగంగా నడిస్తే జీవ క్రియలు మెరుగుపడతాయని ఆరోగ్య నిపుణులు. చెబుతున్నారు అని అన్నారు శ్రీరాములు సార్, గణేష్ సాగర్, బండారు సుధాకర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ పిచ్చయ్య, పన్నాల వెంకట్ రెడ్డి, సామ పవన్ రెడ్డి తదితరులు తెలిపారు

# ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

**:- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జగిత్యాలకు రాక.**

**- జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 23


రాయికల్ పట్టణ కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, నియోజకవర్గ కన్వీనర్ నక్క సతీష్ మాదిగ, కో కన్వీనర్ పోడేటి సునీల్ మాదిగ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం జరుగుతుంది. ఎస్సీ లో ఉన్నటువంటి 59 కులాలకు విద్యా, ఉద్యోగ, సాంఘిక సంక్షేమ రంగాలలో వర్గీకరణ లేకపోవడం వల్ల 75 ఏళ్లుగా తీవ్ర అన్యాయం జరిగింది. అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో మాదిగ ఉప కులాలు ప్రజల సుదీర్ఘ ఆకాంక్ష నెరవేరిందని భావించారు. ఎస్సీ లో ఉన్నటువంటి అన్ని కులాలకు సామాజిక సమానత్వం రావాలంటే ఎస్సీ వర్గీకరణ అవసరమని భావించి ఆగస్టు1న ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలకు చేసుకోవచ్చంటూ రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు వివరించిన తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో అన్ని రాష్ట్రాల కన్నా ముందే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారు. అలాగే ప్రస్తుతం ఉన్న నోటిఫికేషన్ లో అన్నిటిలో వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారు, కానీ మూడు నెలలు కావస్తున్నా కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో అలాగే ఉన్నత విద్య నోటిఫికేషన్ లలో ఈ వర్గీకరణ అమలు చేయకపోవడం వల్ల మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు..ఈ తరుణంలో 30 వేల ఆకాంక్ష నెరవేరిందని అనుకున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను తప్పినందున తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయాలని ఉద్యమ కార్యాచరణలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్వహించడం జరిగింది. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 25 నుండి 30 వరకు మాదిగల ధర్మయుద్ధ%శీ% ఉమ్మడి జిల్లా మహాసభలు, నవంబర్ 4 నుండి 14 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గ కేంద్రాలలో మరియు అన్ని మండల కేంద్రాలలో మాదిగల ధర్మ యుద్ధ దీక్షలు, నవంబర్ 16న దండోరా ధర్మ యుద్ధ రథయాత్ర కోదాడ నుండి మొదలవుతుంది. అలాగే డిసెంబర్ 21న చలో హైదరాబాద్ మాదిగల ధర్మ యుద్ధ మహా ప్రదర్శన నిర్వహించబోతున్నాము.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరి నిరసనగా ఈ నెల 27న జగిత్యాల లో మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ వస్తున్నారు. మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని రెండు జిల్లాల మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాబురాపు నరసయ్య,పాలేపు బాలరాజు, పాలెపు సురేష్ మసీదు అజయ్, పాలెపు గణేష్, సుమంత్, నేరెళ్ల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత గురుకులాల ఏర్పాటులో మార్పులు చేయాలి

**విద్యకు కనీసం 15% బడ్జెట్ను కేటాయించాలి.**

**పెండింగ్ డి.ఏ.లు మరియు అన్ని రకాలైన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) డిమాండ్.**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట, అల్లిపూర్, ఆలూరు, రాయికల్ తదితర ప్రభుత్వ పాఠశాలలను బుధవారం రోజున టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి, సమస్యలను సేకరించడంతోపాటు, సభ్యత్వ నమోదు గావించడమైనది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల కాలంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో పాటు, కులాలు మరియు మతాల ప్రాతిపదికన గురుకులాలను ఏర్పాటు చేసి సమాజాన్ని వేరు చేసే ప్రయత్నం చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల మనుగడను ప్రశ్నార్థకం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సమీకృత గురుకులాల పేరుతో ఒకేచోట కులాలు, మతాల ప్రాతిపదికన పాఠశాలలను నెలకొల్పడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, కులాల, మతాల ప్రాతిపదికన కాకుండా, సమీకృత గురుకులాల్లో అన్ని వర్గాలు, మతాల విద్యార్థులందరూ ఒకే పాఠశాలలో విద్యను అభ్యసించే విధంగా మార్పులు చేయాలని, టిపిటిఎఫ్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యారంగంలో మౌలిక వసతుల కల్పన, నియామకాల కొరకు విద్యా రంగానికి బడ్జెట్లో కనీసం 15% కేటాయించాలని, తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా మన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం ఒకటవ తేదీన కొన్ని శాఖలకు మాత్రమే వేతనాలను చెల్లిస్తూ, చాలా శాఖలకు గత ప్రభుత్వం మాదిరిగానే ఆలస్యంగా చెల్లిస్తుందని, చరిత్రలో ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్న దాఖలాలు లేవని, పెండింగ్ లో ఉన్న 5 డి.ఏ.లు వెంటనే చెల్లించాలని, వివిధ రకాలైన పెండింగ్ బిల్లులను క్రమమైన పద్ధతిలో చెల్లించడానికి బదులు, పైరవీల ఆధారంగా చెల్లింపులు జరుగుతున్నాయని, వెంటనే ఒక క్రమ పద్ధతిలో బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు వేముల సుధాకర్, ఎనగందుల శ్రీధర్ ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అధికారులు భక్తులకు షాక్.

**ఇక నుంచి ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధిస్తున్నట్లు ప్రకటన**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అధికారులు భక్తులకు షాకిచ్చారు ఇకనుంచి ఆలయంలో ఫోటోలు వీడియోలు తీయడం నిషేధిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఈవిషయాన్ని ఆలయ ఈఓ భాస్కర్రావు అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలోని పుణ్యక్షేత్రాలలో యాదాద్రి ఆలయం అత్యంత ముఖ్యమైనది. దీనిని గత ప్రభుత్వ పాలనలో సరికొత్త హంగులతో రూపుదిద్దుకుంది. యాదగిరిగుట్టలో అర ఎకరం భూమిని 4.03 ఎకరాలకు విస్తరించి ఆలయాన్ని నిర్మించారు. ఈఆలయాన్ని గత ప్రభుత్వం దాదాపు రూ.1200 కోట్లు వెచ్చించినట్లు సమాచారం. కాగా.. దేశంలోని అనేక రాష్ట్రాల నుండి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో గుర్తుండిపోయేలా ఫొటోలు, వీడియోలు తీసుకుంటారు. దీనికి ఫుల్ స్టాప్ పెడుతున్నట్లు అధికారులు తెలిపారు. స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆలయ, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలగకుండా ఫోటోలు, వీడియోలు తీయడాన్ని నిషేధిస్తున్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి చర్యలపై దేవస్థాన సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఇక నుంచి కొండపై భక్తులు ఫోటోలు, వీడియోలు తీయకూడదని దీనిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు స్పష్టం చేశారు. అయితే స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు మాఢవీధుల్లో ఫ్యామిలీ ఫొటోలు దిగితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. వీటిని దృష్టిలో వుంచుకుని భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని సూచించారు. అనుమతి లేకున్న ఫోటోలు, వీడియోలు తీసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శతాబ్దానికే ల్యాండ్ మార్క్

## యాదాద్రి రాతి శిల్ప సౌందర్యాలను ప్రపంచం చూడాలి



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం యాదాద్రి దివ్య క్షేత్రం తరతరాలపాటు సగర్వంగా తలుచుకునేలా.. చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయేలా తెలంగాణ ఆధ్యాత్మిక రాజధాని యాదాద్రి సిద్ధమైంది. నల్లరాతి శిలల నుంచి జీవం పోసుకున్న అద్భుత కళాఖండాలు, ఆధ్యాత్మికతను–ఆహ్లాదాన్ని పంచేలా ఒకదాన్ని మించినట్లు మరో కళాఖండం.. ఒక్కో శిల్పం.. ఒక్కో అద్భుతం.. అద్భుతాల యాదాద్రి దివ్య క్షేత్రం ఈ నిర్మాణంతో దేశ నలుమూలల నుంచి భక్తులు విచ్చేసి లక్ష్మీనరసింహస్వామిని దర్శనం చేసుకుంటున్నా ఈ యాదాద్రి ప్రపంచ నలుమూలల నుంచి భక్తుల రావాలంటే మన నల్లరాతి శిలల నుంచి జీవం పోసుకున్న అద్భుత కళాఖండాలు ప్రపంచవ్యాప్తంగా తెలవాలంటే ఫోటోలు వీడియోలను నిషేధిస్తే ఎలా అని అన్నారు యాదాద్రి బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన యువనేత కార్తీక్ రెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 23 = రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మహిళాదేవ్పల్లి డివిజన్ వెంకటేశ్వర కాలనీ వాస్తవ్యులు ఎం. యాదిరెడ్డి దంపతులు ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశమునకు హాజరై తీర్థ ప్రసాదములు స్వీకరించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు .పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన కార్తీక్ రెడ్డి కి స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్య కర్తలు యాదిరెడ్డి కుటుంబ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మా నించడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్య కర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా సగర సంఘం కమిటీ రద్దు.! నవంబర్ 3న జిల్లా ఎన్నికలు

**తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ప్రకటన**



యాదాద్రి వార్త ప్రతినిధి గణేష్ సాగర్ నల్లగొండ జిల్లా సగర సంగం కమిటీని రద్దు చేస్తున్నట్లు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రకటించారు. చండూర్ లో బుధవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు గంట కృష్ణ సగర అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఇప్పటివరకు గత ఐదు సంవత్సరాలుగా పనిచేసిన జిల్లా కమిటీ కాలపరిమితి పూర్తి కావడంతో రద్దు చేస్తున్నట్లు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. జిల్లా నూతన కమిటీ నవంబర్ మూడవ తేదీ ఆదివారం రోజున ఏర్పాటు చేయనున్నట్లు అందుకు ఎన్నికలు జరపనున్నట్లు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ గా రాష్ట్ర కమిటీ లో పనిచేస్తున్న సందుపట్ల లక్ష్మణ్ సగర కన్వీనర్ గా కో కన్వీనర్లుగా కల్లెటట్ల చిన్న మారయ్య సగర, గంట కృష్ణ సగర, గంట రాములు సగర లు నియమితుల య్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి శివప్రసాద్ సగర, కోశాధికారి దయాసగర, సీనియర్ సంఘ నాయకులు రవికుమార్ సగర, కంచర్ల అంజయ్య సగర, రామకృష్ణ సగర, కరుణాకర్ సగర, నాగరాజు సగర, ప్రవీణ్ సగర, గంట శ్రీనివాస్ సగర, పెండాల వెంకటేష్ సగర, బల్గూరి లక్ష్మయ్య సగర, కొలుగూరి లింగయ్య సగర తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

కల్వకుర్తి.కడ్తాల్ వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఆంగోత్ చందు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే చందు ఇంటికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చందు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు.తదుపరి చందు కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ"5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్,మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్,మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్, బీమాన్ నాయక్,నాయకులు గోపియ్య కిషన్ నాయక్, మోతిలాల్ సక్రు పాండు నాయక్,శంకర్ నాయక్,రాజు హరియా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కల్వకుర్తి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

### - ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్..ఎడ్మ సత్యం

కల్వకుర్తి అక్టోబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 2024 - 25 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ మీట్ హట్టహసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరై స్పోర్ట్స్ మీట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలలో శరీరక ధృఢత్వం, మానసిక వికాసం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీలకు ఈ క్రీడా పోటీలు నిర్వహించడం అభినంద నీయమ న్నారు. ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 19 జట్లు పాల్గొన్నాయని, గురువారం నుండి శనివారం వరకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థినిలకు చదువుతోపాటు ఆటలు ఎంతో అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో ఆర్ సి ఓ వెంకటరెడ్డి,జిల్లా వెల్ఫేర్ అధికారి అలీ ప్రిన్సిపల్ నాగమణి,బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, మాజీ ప్రిన్సిపల్ కేశవులు, విద్యార్థులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## 37 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్న టూ టౌన్ పోలీసులు

మిర్యాలగూడ అక్టోబర్ 23:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు సుమారు 37 క్వింటాళ్ల (50కిలోల74 బస్తాల) పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారని టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున విలేఖరులకు బుధవారం తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగడ్డలోని భాగ్యనగర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం సుమారు 12 గంటలకు పోలీస్ పెట్రోలింగ్ వాహనం పెట్రోలింగ్ చేస్తుండగా త్రిపురారం మండలం రూపులతండాకు చెందిన పాతులోత్ బాలు మోటారుసైకిల్ పై రెండు బస్తాల పిడిఎస్ బియ్యాన్ని తీసుకెళు న్నాడని పోలీసులు పట్టుకుని విచారించగా గత కొంత కాలం నుండి రామచంద్రగూడెంలో అతను ఒక రూంను అద్దెకు తీసుకొని చుట్టుపక్కల ప్రాంతాలైన బంగారిగడ్డ, రామ చంద్రగూడెం, తాళ్లగడ్డ ప్రాంతంలో గల తెల్ల రేషన్ కార్డుదారుల వద్ద నుండి పిడిఎస్ బియ్యా న్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి సేకరించి, పీడీఎస్ బియ్యాన్ని తన మోటారు సైకిల్ పై తీసుకొని వెళ్లి గదిలో నిలువచేసి అక్కడ నుండి ఇతర ప్రాంతాలకు అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తూ అక్రమంగా డబ్బులూ సంపాదిస్తున్నడని తెలిపారూ. పిడిఎస్ బియ్యాన్ని మిర్యాలగూడ పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దర్ ఎస్, కె జావేద్ సిబ్బందితో వచ్చి పంచనామ నిర్వహించి (74) బస్తాలను ఒక్కొకటి అందాజ 50 కేజీలు స్వాధీనాపర్చుకు న్నారు. అతనిపై మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున తెలిపారు.



## మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి అక్టోబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం తిమ్మనోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి అనారోగ్యం తో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని వెంటనే ఆస్పత్రికి వెళ్లి రామచంద్ర రెడ్డిని పరామర్శించారు.రామచంద్రారెడ్డి పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు . అవసరమైతే మెరుగైన చికిత్స అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్లని కోరాడు.ఎమ్మెల్యే వెంట సురేందర్ రెడ్డి,సర్పంచి కుమారుడు శ్రీధర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## రాష్టంలో ఇసుక తవ్వకాలపై రెవెన్యూ తగ్గడానికి గల కారణాలను లారీ యజమానుల సంఘాల నాయకులతో చర్చించిన తెలంగాణ ఎండిసి ఎం.డి సుశీల్ కుమార్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ అధికారికంగా లోడింగ్ నిర్వహిస్తున్నటువంటి ఇసుక రీచ్ లలో గతంలో కంటే తక్కువ రెవెన్యూ రావడానికి గల కారణాలను తెలుసుకోవడం కోసం ఇసుక తవ్వకాలలో ఉన్న లోపాలపై చర్చించి ఆ యొక్క సమస్యలను పరిష్కరించి ప్రభుత్వానికి రెవెన్యూ పెంచాలనే ఉద్దేశంతోఈరోజు హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో ఉన్న ఇసుక లారీల యజమానుల సంఘాల ప్రతినిధులతో తెలంగాణ ఎండిసి నూతన ఎండి సుశీల్ కుమార్ ఖైరతాబాద్ తెలంగాణ ఎండిసి కార్యాలయంలో సమావేశమయ్యారు ఈ సమావేశంలో ఇసుక లారీల యజమానుల సంఘాల నాయకులు పాల్గొని తెలంగాణ ఎం డి సి అధికారికంగా లోడింగ్ నిర్వహిస్తున్నటువంటి ఇసుక రీచులలో కాంట్రాక్టర్లు లోడింగ్ పేరుతో 3500 ఎక్స్ట్రా బకెట్ల పేరుతో ఒక్కో బకెట్ కు 2000 రూపాయల చొప్పున ఒక్కో లారి దగ్గర సుమారుగా 1200 నుండి 15000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని అట్టి డబ్బులు మొత్తం కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్తున్నాయని తద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ స్థాయిలో గండి పడుతుందని దానిని కట్టడి చేసినట్లయితే ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం చేకూరే అవకాశం ఉందని ఇసుక లారీల యజమానుల సంఘం నాయకులు తెలంగాణ ఎండిసి ఎండి గారికి తెలియజేశారు తదనంతరం తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందా రెడ్డి గారి ఆధ్వర్యంలో లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎండి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద రామ్ రెడ్డి సుర్వి యాదయ్య గౌడ్ ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఉప్పల్ డిపో అసోసియేషన్ అధ్యక్షులు ఒంటేరు మాధవ రెడ్డి కొత్తపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్రి వెంకన్న చక్రిపూర్ అసోసియేషన్ అధ్యక్షులు బల్వంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాసుల జంగయ్య గౌడ్ ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ఉపా ధ్యక్షు లు బొమ్మిరెడ్డి సత్తిరెడ్డి సంయుక్త కార్యదర్శి శేఖర్ యాదవ్ అసోసియేషన్ నాయకులు గోధుమగడ్డ జంగారెడ్డి సింగు సంజీవరెడ్డి వంటల గణేష్ యాదవ్ సుర్వి మహేష్ కాటం వెంకటేష్ యాదవ్ మరియు లారీ యజమానుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ కాలనిలో ఏర్పాటు చేసిన పట్టణ ఫారెస్ట్ కార్యాలయం నుంచి పర్వతాలు చెరువు వరకు నిర్మించే సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని వార్డు కౌన్సిలర్ భూదేవి సైదులు శాలువాతో సత్కరించారు.గత పాలకులు వార్డులలో ఎటువంటి అభివృద్ధికి తోడ్పడలేదని తన దృష్టికి రావడంతో కాలనీవాసుల సమస్యలు తీర్చడం కోసం సిసి రోడ్డు పనులు ప్రారంభి స్తున్నామని తెలిపారు.దేవరకొండ మున్సిపల్ పరిధిలోని పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని ,పాఠశాలలోని, సదుపాయాల ,చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ,సిజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యా యులను అడిగి తెలుసుకున్ని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసు కున్న ఎమ్మెల్యే.సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,వైస్ చైర్మన్ ఎండీ రహత్ అలీ,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్



కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ జాని యాదవ్,వార్డు కౌన్సిలర్లు భూదేవి సైదులు, డిసి శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరందాసు కృష్ణయ్య,యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు కొర్ర రాంసింగ్ నాయక్, పీఏసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగడిమర్రి రఘురాములు, కౌన్సిలర్ జయ ప్రకాష్, ఉమామహేశ్వర్, యువజన విభాగ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కి పేద ప్రజల ఉసురు తగులుతుంది....సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 23 = మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 64 చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ :- తెలంగాణ రాష్టంలో కెసిఆర్ మొదలు పెట్టి ఇచ్చినటువంటి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి బృహత్తర కార్యక్రమం ద్వారా ఇస్తున్న లక్ష రూపాయలు ఎట్లాగో వస్తాయి కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు ఎక్కడ తులం బంగారం యాడ పోయింది, గృహలక్ష్మి ద్వారా మహిళకు 2500 రూపాయలు యాడ పోయింది, ఒకే ఇంట్లో అవ్వకు, తాతకు కలిపి రెండు పెన్షన్లు ఇస్తానన్న మాట ఏడ పోయింది, రైతులకు ఇచ్చిన మాట ఏడ పోయింది, ఏ రంగం పైన ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టానుసారంగా అన్ని రంగాల లో ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్, ఇచ్చిన మాట నిలబెట్టుకోని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన గాలికి వదిలి ఇష్టానుసారంగా వ్యవహరిస్తోంది, అంతేకాకుండా కెసిఆర్ గారి హయాంలో ఫార్మాసిటీ కోసం రైతుల వద్ద భూమిని తీసుకోవడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఫార్మసీటిలో కోల్పోయిన భూములు హక్కుదారులకు తిరిగి ఇచ్చేస్తామన్న మాట ఏడ పోయిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాగ్రం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డిని కలిసి రజకుల ఎస్సీ అంశాన్ని వివరించిన గోపి రజక

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేసిన ఉల్లెంగల యాదగిరి

హైదరాబాద్, అక్టోబర్ 23(వార్త మిర్రర్):హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మెమోరండం అందజేసిన నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో రజకుల సంక్షేమంతో పాటు ఎస్సీ అంశాన్ని స్పీకర్ మధుసూదనా చారి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రాన్ని పంపాలని సూచించడం జరిగింది. కావున నేడు వారే ముఖ్యమంత్రి కాబట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే రేవంత్ రెడ్డి అన్నమాటలను సహకారం చేసినవారు అవుతారని అన్నారు. అంతే కాకుండా రజక సంక్షేమ పథకాలు కోసం పెద్దపీట వేసి కుల వృత్తిదారులను ఆదుకోవాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కోరుతూ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందుకు కోమటిరెడ్డి స్పందిస్తూ ముఖ్యమంత్రి వర్యుల దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


### - సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 23 :- (వార్త మిర్రర్) ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కార్మిక సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారిన సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేసి ఈ కుబేర వ్యవస్థను రద్దు చేయాలని ఖజానా శాఖ ద్వారా బిల్లులను తెలియజేసి పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని రెండో వేతన సంఘం సిఫారసుల నివేదికను తెప్పించుకొని అమలు చేయాలన్నారు. అందరికీ ఈహెచ్ఎస్ అమలు చేయాలని సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. జీవో 317 ను సమీక్షించి బాధితుల ఫిర్యాదుల అన్నింటిని పరిష్కరించాలన్నారు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనిస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు చల్లా చంద్రారెడ్డి, డివై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి పల్లా బిక్షం, కృష్ణయ్య, తక్కెల్లంపల్లి యేసు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతి



మిర్యాలగూడ అక్టోబర్ 23:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అనంతపురం గ్రామానికి చెందిన పత్రిక ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య (52) బుధవారం ఉదయం మరణించాడు. గతవారం కోదాడ జడ్చర్ల రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయాల పాలైన నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి, అనంతరం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులున్నారు. ఆయన మృతి పట్ల తెలంగాణ మట్టిమనిషి వెనెపల్లి పాండురంగారావు, జర్నలిస్టులు కె.నాగయ్య, కె. హమీదుద్దిన్, ఎండీ.అస్లం, ఎస్కే.అయూబ్, వెంకన్న, మంద సైదులు, ఉప్పుతల్ల మహేష్, మాజీ జడ్పిటీసి దోసపాటి శ్రీనివాస్, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మర్రి ఇలియాస్, భాస్కర్ లున్నారు.



## టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

మిర్యాలగూడ అక్టోబర్ 23:-( వార్త మిర్రర్) పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ సందర్శన అనంతరం వారికి పోలీసు వ్యవస్థ పనితీరు, విధులలో భాగంగా ఉపయోగించే ఆయుధాలు వాటి పనితీరు, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాల గురించి వివరించి పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగర్జున, ఎస్ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిచెట్టు తండావాసులకు సర్టిఫికెట్లు అందజేసిన నాబార్డ్

### నాబార్డ్, ఏఆర్డీఎస్ సేవలు మరువలేనివి

### మాజీ సర్పంచ్ నేను శ్రీను నాయక్




దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ బంజారా కలలను గుర్తించి వారికి గౌరవప్రదమైన సర్టిఫికెట్లను అందజేయడం గర్వకారణంగా ఉందని మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ విను నాయక్ అన్నారు. హైదరాబాదులోనీ అమీర్పేట్ లో కమ్మ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన నాబార్డ్ ఆధ్వర్యంలో గ్రామీణ్ సెలబ్రేటింగ్ డెవలప్మెంట్ హ్యాండ్లూమ్స్ హ్యాండీ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేశారు. గత వారం రోజుల నుండి బంజారా హ్యాండీ క్రాఫ్ట్స్ మర్రి చెట్టు తండా వారు వారు తయారు చేసిన చేతి వృత్తుల ను ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు. బుధవారం నాడు చివరి రోజు కావడంతో నాబార్డ్ సిజిఎం ఉదయభాస్కర్, జిఎం గణపతి, జిఎం శ్వేత లు ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారం రోజులపాటు జరిగిన ఎగ్జిబిషన్లో భాగంగా ప్రదర్శించిన వాటిని ముఖ్య అతిథులు సందర్శించి బంజారా హ్యాండీ క్రాఫ్ట్స్ ఆధ్వర్యంలో మర్రిచెట్టు దండాలు చెందిన వారికి సర్టిఫికెట్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామీణ కళలను ప్రోత్సహిస్తున్నందుకు నాబార్డ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారుమూల ప్రాంతమైన గిరిజన ప్రాంతాల నుండి మహిళలు చేతి అల్లికలతో తయారుచేసిన వస్తువులను గుర్తించి వాటిని ప్రదర్శించే విధంగా తండావాసులకు ప్రత్యేకస్టాలను కేటాయించి నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బంజారాలో ఆది నుండి అల్లికలతో విభిన్న రకాలతో ఈ కలను కొనసాగిస్తున్నారని ఇలాంటి కలను ప్రోత్సహించి అధికారులకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నాబాటు అధికారులు జిఎం శ్వేత విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య రత్న నేషనల్ అవార్డుఅందుకున్న సలికినేని టైగర్ జీవ

### నానీల కెరటాలు పుస్తకం రచించిన సకినేని టైగర్ జీవ




దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్

దేవరకొండ మండలం ఇద్దంపల్లి గ్రామనికి చెందినటువంటి పలికినేని ఎల్లమ్మ చంద్రయ్య దంపతులకు నాలుగవ కుమారుడు సలికినేని టైగర్ జీవ నానీల కెరటాలు పుస్తకాన్ని ఆయన సొంత ఆలోచనతో సమాజంలో జరుగుతున్నటువంటి విషయాలను లోటుపాట్లను ఒక మానవుడు మంచి మనసుతో పేరు ప్రకాయతలు సమాజానికి సేవ చేయాలి చిన్న లను ప్రేమించాలి పెద్దలను గౌరవించాలి తల్లిదండ్రులను పూజించాలి గురువును గౌరవించాలి మన పుట్టుక పదిమందికి ఆదర్శంగా నిలవాలి సమాజ సేవకై అంకితభావం కలిగి ఉండాలని అనేక మంచి విషయాలు ఆ పుస్తకంలో పొందుపరిచారు.సలికినేని టైగర్ జీవ వ్యక్తిగతంగా ఆయన వృత్తి రీత్యా చిత్రకారుడు కళా నైపుణ్యం కలిగిన వ్యక్తి అంతేకాకుండా ఆయన కవిగా ఈ దేవరకొండ ప్రాంతంలో పకృతి సంపదను వనరులను మానవుడు ఏ విధంగా ఉపయోగించు కోవాలి మానవాళి మనుగడకు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పచ్చని చెట్లు పకృతికి మెట్లుగా ఉండాలి.పరిపాలిస్తున్న ప్రభుత్వాలన్నీ పేదలకు ఉచిత విద్య వైద్యం ఆరోగ్యం అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఈ పుస్తకంలో రాయడం జరిగింది.ఈ యొక్క పుస్తకాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆ యొక్క పుస్తకంలో ఉన్న మంచిని 10 మందికి పంచి జ్ఞానాన్ని అందించిన మహాకవిగా గుర్తింపు పొందడం జరిగింది. జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వారు ఇతను రాసిన రచనలను గుర్తిస్తూ ఈనెల 06 తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా కేంద్రంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా నానీల కెరటాలు పుస్తకాన్ని సమాజానికి అందించిన సందర్భంగా కవిగా గుర్తించి బహుజన నేషనల్ సాహిత్య అకాండమీ వారు అవార్డు బహుకరించడం జరిగింది. ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగింది అని భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని ఆయన తెలియజేశారు.

# మహనీయుల పోరాట స్ఫూర్తి పై అధ్యయనం జరగాలి.... ఓయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొ. కుమార్ ములుగరం

### పూలే- అంబేద్కర్ భవనం వద్ద కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 23.... మహనీయుల పోరాట స్ఫూర్తి పై కృతంగా పరిశోధనలు అధ్యయనం జరగాలని ఉస్మానియా వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కుమార్ మొలు గరం అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లోని పూలే- అంబేద్కర్ భవనం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంక్లూజివ్ అండ్ ఎంపవర్మెంట్ స్టడీస్ సెమినార్ హాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు ఆధ్వర్యంలో కొమరం భీమ్ 123వ జయంతి వేడుకల కు ముఖ్య అతిథిగా వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కుమార్ ములుగరం కొమరం భీమ్ అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆదివాసీ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో మహ నీయుల పోరాట స్ఫూర్తి పై విస్తృతంగా అధ్యయనం చెయ్యాలని ఆదివాసి విద్యార్థుల్లో కానికి పిలుపునిచ్చారు. కొమ రం భీమ్ పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శప్రాయమని అన్నారు. ఆ మహనీయుని పోరాటాల జ్ఞాపకార్థం రాబోయే కొమరం భీమ్ జయంతి నాటికి పూలే- అంబేద్కర్ భవనం వద్ద కొమరం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ్మా బొజ్జు పటేల్ కొమరం భీమ్ చిత్రపటానికి నివాళు లర్పించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ... కొమరం భీమ్ ఉద్యమ స్ఫూర్తితో అనేక ఉద్యమాలు నిర్వహించి ఖానాపూర్ ప్రజల పక్షాన నిస్వార్థ సేవకునిగా పనిచేసినందుకే నేడు ఎమ్మెల్యేగా మీ ముందు మాట్లాడుతున్నానని అన్నారు. 12 గ్రామాలను ఏకం చేసి గిరిల్ల సాయిధ పోరాటాలు చేసి జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసి హక్కులు, చట్టాలను మనకు అందించిన మహనీయుడు కొమరం భీమ్ అని అన్నారు. అనేకమంది ఆదివాసుల త్యాగాల ఫలితంగా వచ్చిన హక్కులు చట్టాలను పక్కదారి పట్టించడం పకడ్బందీగా అమలు చేయకపోవడం సూచనీయమని అన్నారు. 1/70, పిసా గ్రామసభ, ఎల్ టి ఆర్ చట్టాలను సక్రమంగా అమలు చేసి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందనిగుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేసేందుకు సుముఖంగా ఉన్నారని అన్నారు.గత పాలనలో ఆదివాసులకు జరిగిన అన్యాయాలను నేటి ప్రజాపాలనలో ఆదివాసి ప్రజలకు అండగా ఉండేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసీ విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఓఎస్డి రెడ్యా నాయక్, యు జి సి డిన్ ప్రొఫెసర్ జి మల్లేశం, బీసీ సెల్ డైరెక్టర్ చాలా మల వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సయ్యద అజీమ్ ఉన్నిసా, ఆదివాసీ ప్రొఫెసర్లు ప్రొఫెసర్ రేగా రాజేందర్, ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, ఆదివాసి పరిశోధక విద్యార్థులు సాగబోయిన పాపారావు, అరేం అరుణ్ కుమార్, కల్తి వెంకన్న, ఐ పతి రావు, ఆదివాసి పీజీ విద్యార్థులు మడవి అజయ్,ఈసం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న మాదిగ సమ్మేళనాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపు

### దేవరకొండ నియోజకవర్గం యూత్ అధ్యక్షులునాగిళ్ల రవి మాదిగ



దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ :దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్ నియోజకవర్గాలలో ఈనెల 24 తారీఖున మాదిగల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాదిగ జేఏసీ దేవరకొండ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు నాగిళ్ల రవి మాదిగ ఒక ప్రకతన లో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సాక్షాత్తు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తామని అన్ని రాష్ట్రాలలో కన్నా మన రాష్ట్రంలోనే ముందుగా అమలు చేస్తామని అన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆచరణలో చూపించాలని అన్నారు,ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 15% రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 20%నికి పెరిగాయని అన్నారు, అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచి జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తామని అనటం ఆనంద దాయమని ఆంధ్రప్రదేశ్ ను అనుసరిస్తూ తెలంగాణలో కూడా జిల్లాల వారీగా రిజర్వేషన్లు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరారు,అందులో భాగంగానే మాదిగ జేఏసీ మేలుకొలుపు యాత్రలో భాగంగా అన్ని జిల్లాలలో సమావేశాలు నిర్వహించింది, ఇప్పుడు మాదిగల సమ్మేళనాల పేరుతో ప్రతి నియోజకవర్గంలో మాదిగలను చైతన్య పరుస్తూ 12 శాతం రిజర్వేషన్లు కొరకు డాక్టర్ పిడమర్తి రవి అన్న నాయకత్వంలో సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు,అందులో భాగంగా ఈనెల 24 తారీకు ఉదయం మునుగోడు నియోజకవర్గం, మధ్యాహ్నం దేవరకొండ నియోజకవర్గం, సాయంత్రం నాగార్జున సాగర్ నియోజకవర్గంలో మాదిగల సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరవుతున్నట్టు తెలిపారు, మాదిగలు ఈ సమ్మేళనాలలో పాల్గొని విజయ వంతం చేయవలసిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు వెంకటయ్య పరమేష్, లక్ష్మణ్, చిరంజీవి శివ సైదులు కృష్ణ స్వామి, పాల్గొన్నారు.

# వనస్థలిపురం బచ్పన్ స్కూల్లో 11వ ఢిల్లీ మెగా కాంపిటేషన్ పోటీలు

### విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధనోత్సవం చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి



ఎల్బీనగర్, 23 అక్టోబర్ వనస్థలిపురం, క్రాంతి హిల్స్ కాలనీలోని బచ్పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో 11వ ఢిల్లీ మెగా కాంపిటీషన్స్ నిర్వహించారు. బుధవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బచ్పన్ హైట్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ కె. శ్రీకాంత్ రెడ్డి, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాసులు, బచ్పన్ హైట్స్ స్కూల్ ప్రిన్సిపల్ కల్పవల్లిలు హాజరయ్యారు. అనంతరం విజేతలుగా నిలిచినవి ద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులు హాజరైన ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం కారణంగా వారిలో శరీర వికాసం తో పాటు మరింత ఉల్లాసం, ఉత్సాహం చదువు పట్ల పెరుగుతుందని గుర్తు చేశారు. ఇందుకు ఉపాధ్యాయుల తో పాటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా బచ్పన్ స్కూల్ అడ్మిన బృందం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సిబ్బందిని అభినందించారు.



# వచ్చే ఏడాది మొక్కలు నాటేందుకు నర్సరీలు ఏర్పాటు చేయాలి

### - ఎంపీడిఓ శర్మ

మిర్యాలగూడ అక్టోబర్ 23:-( వార్త మిర్రర్) ప్రతి గ్రామ పంచాయతీ నర్సరీలో 2025 సంవత్సరంలో మొక్కలు నాటుటకు నర్సరీలో గత సంవత్సరంలో మిగిలిన మొక్కలను కన్వర్షన్ చేయుటకు, కొత్తగా మొక్కలు పెంచుటకు నర్సరీని క్లియర్ చేయుటకు ఎర్రమట్టి? నల్లమట్టి? ఒండ్రుమట్టి, ఎరువు స్థానికంగా దొరికే విత్తనాలు సేకరించుకోవాలని స్థానిక ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీకి బోర్డు, క్యాటిల్ ట్రాప్, ఫెన్సింగ్, నీటి వసతి, వాచర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి పనికి వర్క్ సైట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో మురుగు కాలువల చివరన, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంకుల దగ్గర, పబ్లిక్ నల్లాలు, బోరింగుల దగ్గర కమ్యూనిటీ సోక్ పిట్స్ తవ్వించాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఆస్తులను సంరక్షించాలన్నారు. ఉపాధి హామీ గ్రామసభలలో గుర్తించిన కొత్త పనులకు అంచనాలు సిద్ధం చేయుటకు టెక్నికల్ అసిస్టెంట్లను కోరారు. సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, టెక్నికల్ అసిస్టెంట్లు పురుషోత్తం, రాజేశ్వరి, రేణుక, శ్రీనివాస్, బాలు పాల్గొన్నారు.



# త్రిలింగ శివాలయాన్ని ,వెంకటేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ కాలనిలో పర్యటిస్తూన్న సందర్భంగా రజక సంఘం వారి పిలుపు మేరకు త్రిలింగ శివాలయం స్వామి వారి దేవాలయానికి సందర్శించి,దేవాలయ అభివృద్ధికి కావలసిన నిధులు కేటాయించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం అని రజక సంఘం వారికి హామీ ఇచ్చిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అదే విధంగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా పిలుపు మేరకు పట్టణ పరిధిలోని వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పురోగతి పనులకు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,వైస్ చైర్మన్ఎండీ రహాత్ అలీ,మాజి ఎంపీపీ జాని యాదవ్, సీనియర్ నాయకులు శీరందాసు కృష్ణయ్య, పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,వార్డు కౌన్సిలర్లు భూదేవి సైదులు, డీసీ శ్రీను,జయ ప్రకాష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగడిమర్రి రఘురాములు,ఉమామహేశ్వర్,యువజన విభాగ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కోతలకు వచ్చినవి కెనాల్ నీరు ఆపండి

### - అధికారులకు కిష్టంపేట రైతుల వినతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 23 జగిత్యాల జిల్లా మొరపల్లి నుండి కిష్టంపేట మీదుగా హైదరపల్లి కి వెళ్ళేశ్రీ రాం సాగర్ కెనాల్ నీరు ఆపకుండా ఇస్తున్నారు. కాకపోతే ఇప్పుడు పొలాలు పండి కోతకు వచ్చిన సమయం, ఈ సమయం లో కెనాల్ నీరు రావడం వలన వరి కోయడానికి వీలు కావడం లేదు. ఎవ్వరికి అవసరం లేకున్నా నీరు రావడం వలన పొలాల కోతకు ఇబ్బంది గా ఉంది. ఇట్టి మా ఇబ్బందిని గమనించి త్వరగా కెనాల్ నీటిని ఆపి మా పొలాలు కోయడానికి సహకరించరని కిష్టంపేట రైతు నాయకులు కచ్చకాయల శేఖర్ నీటి పారుదల అధికారులను కోరుతున్నారు. లేనియెడల రైతులు అందరం కలిసి మీ కార్యాలయాల ముందుకు వచ్చిశాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతామని రైతు నాయకులు కచ్చకాయల శేఖర్ తెలిపారు.



# రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన ఓయూ వీసీ కుమార్ మొలుగారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 23... కొత్తగా నియమితులైన రాష్ట్ర విశ్వ విద్యాల యాల ఉపకులపతులు, ఉన్నత విద్యామండలి చైర్మన్, వైస్ చైర్మన్లతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమావేశమయ్యారు. ఉన్నత విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో విద్యారంగంలో తీసుకు రావాల్సిన ఆవిష్కరణలు, సంస్కరణలపై సమావేశం చర్చించింది. ఈ సందర్భంగా ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగారం గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకొచ్చేలా కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఇతర విశ్వవిద్యాలయాల ఉపకుల పతులు విద్యారంగ అభివృద్ధి, విద్యార్థులకు ఉత్తమ నైపుణ్యాలను అందించేందుకు తీసు కోవాల్సిన అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాల ఛైర్మన్ ప్రొఫెసర్ ఐ. పురుషోత్తం ఆయా విశ్వవిద్యాలయాల ఉపకుల పతులు పాల్గొన్నారు.



## ఆత్మీయ డాక్టర్ లక్కరాజు నిర్మలకు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 23.... అమెరికాలోని ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి, కవి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్ప ర్సన్ ఆత్మీయ డాక్టర్ లక్కరాజు నిర్మలను ఘనంగా సన్మానించారు. తెలంగాణ జానపదం, జాన పద కవిత్వం, జనపదం గురించి చక్కటి కవి తలు వినిపిస్తూ తెలంగణ యాస, భాష గొప్పతనాన్ని ఖండాంతరాలకు విస్తరించినం దుకు ఆమెకు సన్మానించినట్టు సన్మానప త్రంలో పేర్కొన్నారు. దానితో పాటు సామాజిక సేవాకార్యక్రమాలను చేపట్టడం ప్రశంస నీయమని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## 18 వ డివిజన్ లో వీలైనంత త్వరగా అభివృది పనులు పూర్తి చేయాలి.. చిగురింత పారిజాత

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 23 = మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ లోని సిపిఎన్ ఆర్ టౌన్ షిప్ 2 కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన లిమేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, అప్పారావు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మణికంఠ ఆర్గానిక్ మిల్క్ పాయింట్ ఐస్ క్రీమ్ పార్లర్ డ్రై ఫ్రూట్ షాప్ ను ప్రారంభించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

శంకర్‌పల్లి: అక్టోబర్ 23: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి పోలీస్ స్టేషన్ పక్కన శ్రీ మణికంఠ ఆర్గానిక్ మిల్క్ పాయింట్ ఐస్ క్రీమ్ పార్లర్ డ్రై ఫ్రూట్ షాప్ ను బుధవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ యువత తమకు నచ్చిన రంగంలో కష్టపడి పైకి రావాలని స్పీకర్ అన్నారు. షాపు యజమాని సామ మల్లారెడ్డిని స్పీకర్ అభినందించారు. షాపు యజమాని మల్లారెడ్డి స్పీకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల, మున్సిపల్ వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు - ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 23:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు 45 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులచే మంజూరైన సిసి రోడ్లను సోమవారం రోజున ప్రారంభించరు. ఆ పనుల నాణ్యతను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గునిగంటి రాజు, చిలువేరు శ్రీను, మారగోని శంకర్,బాకారం శ్రీను,కొండ్రెడ్డి చిన్న నరసింహ, సింగం కృష్ణ, బొల్లా వినోద్ తదితరులు పాల్గొన్నారు



## పేద కుటుంబానికి రూ. 5000 సాయం చేసిన వాసుపల్లి

విశాఖపట్నం వార్త మిర్రర్ 39 వ వార్డుకు చెందిన కదిరి అప్పారావు కుటుంబానికి రూ. 5000 రూపాయలను ఆర్థిక సాయం మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో బుధవారం ఉదయం సొంత నిధులతో రూ.5000 లు ఆర్థిక సాయం చేశారు. కదిరి అప్పారావు తల్లి కదిరి కళ్యాణి ఇటీవల మరణించడంతో ఆమె వర్ధంతి ఖర్చులకు ఇచ్చారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలతో తనది విడదీయరాని బంధమని, వారి కష్టాలు తనవిగా భావించి తన వంతు సాయంగా ఈ మొత్తాన్ని అందించినట్లు వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. తాను అధికారకంలో లేకపోయినా ప్రజల నుండి తనను వేరు చేయలేరని స్పష్టం చేశారు. దక్షిణ ప్రజల ఆదరణకు తాను ఎప్పుడూ రుణపడే ఉంటానని , ప్రజలకు సేవ చేయడమే తనకెంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి కళ్యాణి బంధువులు, వైసిపి నాయకులు చింతకాయల వాసు, ఆకుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం లో బిటి రోడ్ల నిర్మాణానికి 15 కోట్ల మంజూరు

### గత పాలకుల వివక్షతో మసకబారపోయిన గ్రామాలు

### గ్రామాలలో ఎస్సీ కాలనీలకు ప్రత్యేక బిటి రోడ్లు

### విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే నివాసం స్థానిక మార్కెట్ యార్డ్ లో బుధవారం నాడు ఎమ్మెల్యే బాలు నాయక్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినట్టు ఆయన తెలిపారు. ఇదంపల్లి గ్రామం నుండి ఎర్ర గుంటి పల్లి రెండు కోట్ల 70 లక్షలు, శాఖ వెల్లి నుండి తిమ్మాపురం వరకు మూడు కోట్ల 15 లక్షలు తూర్పు పల్లి నుండి కొమ్మేపల్లి వరకు రెండు కోట్ల 18 లక్షలు వీరన్న గూడెం గ్రామం నుండి దిండి ప్రధాన రహదారి వరకు ఒక కోటి 25 లక్షలు కంబాలపల్లి నుండి యాల్లమల మంద గ్రామానికి 90 లక్షల రూపాయలు తక్కలపల్లి నుండి మోదుగుల మల్లేపల్లి నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు గాను 20 కోట్ల రూపాయలు , ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లోనూతన రోడ్లకు 25 కోట్ల రూపాయలు, ఎస్సీ సబ్ ప్లాన్ నుండి గ్రామాలలోని ఎస్సీ కాలనీలకు 10 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వం నిరంకుశ పాలనకు గ్రామాలు మసకబారిపోయాయని గ్రామాలలో రోడ్ల వ్యవస్థ అష్టవేష్టంగా ఉందని ఆయన అన్నారు. గత పాలకుల వివక్షతతో బడ్జెట్లో కేటాయించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పనులు చేయకుండానే స్వాహా చేశారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో రాష్ట్రం మరింత నూతన అభివృద్ధి శాఖ పయనిస్తుందని వారు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం అందజేస్తున్నామని వారు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గం చేస్తామని నల్లగొండ జిల్లాకు జలసిరి అయిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును రెండు సంవత్సరాల కాలంలో పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీలం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను లను అమలుపరుస్తున్నామని త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు డిజిటల్ రేషన్ కార్డులను ప్రజలకు అందజేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాను యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, కాంగ్రెస్ నాయకులు సిరాజ్ కాన్, మేకల శ్రీనివాస్, నాయిని మాధవరెడ్డి, తిప్పర్తి రూక్మ రెడ్డి కొర్ర రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నియోజకవర్గ కన్వీనర్ గా జిల్లా రాములు

### నియామక పత్రాన్ని అందజేసిన దళిత రత్న డా.బుర్రి వెంకన్న



దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ నల్గొండ జిల్లా దేవరకొండ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ గా జిల్లా రాములను నియమిస్తూ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా. బుర్రి వెంకన్న, జిల్లా కన్వీనర్ దళిత రత్న మద్దిమడుగు బిక్షపతి దళ్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు, నియామక పత్రాన్ని జిల్లా రాములు కు అందజేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా పాల్గొన్న దళిత రత్న డా. బుర్రి వెంకన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆల్ ఇండియా సమతా సైనిక్ తెలంగాణ రాష్ట్ర నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షకుడు మహిళా హక్కుల ప్రదాత రాజనీతి శాస్త్రజ్ఞుడు ఆర్థికవేత్త తత్వవేత్త దళిత సామాజిక ఉద్యమ సారథి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సామాజిక ఉద్యమ సంఘ వ్యవస్థాపక మహనీయుడు డాక్టర్ భీమ్రావ్ రాంజీ అంబేద్కర్ ఆశ సాధన కోసం, భారత రాజ్యాంగ హక్కులని పరిరక్షించుకోవడం కోసం అంబేద్కర్ చూపిన అడుగుజాడల్లో సుశిక్షుతులైన దళ్ నాయకులుగా నడుం బిగించి సామాజిక ఉద్యమానికి పురుడు పోసి భారత రాజ్యాంగ హక్కులను ప్రతి పౌరులకి అందుకే విధంగా సామాజిక పురుడు పోసి హక్కులు సాధించుకునే దిశగా దళ్ నాయకులు సంసిద్ధులు కావాలన్నారు, జిల్లా రాములు దేవరకొండ తాలూకా కన్వీనర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన సంస్థని పూర్తిస్థాయిలో విస్తరింప చేస్తానని ఆయన అన్నారు, మహిళా ఉపాధ్యక్షురాలు నక్క.శోభారాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత స్థాపించిన ఈ సంస్థని డివిజన్ స్థాయిలో అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముందుకు తీసుకెళ్తామని దళ్ నాయకురాలు తెలియజేశారు, చేకూరి రాజేష్ సహాయ కార్యదర్శి కండేల వెంకన్న, ఊరే సురేష్ ప్రధాన కార్యదర్శిగా, నిర్మాణ కార్యదర్శిగా వస్కుల అనిల్, నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో మద్దిమడుగు నరేందర్ డివిజన్ నాయకులు వ స్కుల రాజ్ కుమార్ కండెల యేసు బాబు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలి పురం రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### కమిటీ అధ్యక్షులు గా జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా కొలిశెట్టి సంజయ్ కుమార్




ఎల్బీనగర్, 23 అక్టోబర్ వనస్థలిపురం రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యుల సమక్షంలో అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఈ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన కమిటీ అధ్యక్షులు గా ఎన్నికైన రేణిగుంట జగదీష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన కొలిశెట్టి సంజయ్ కుమార్ లు తెలిపారు. మూడు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ కమిటీకి నూతన అసోసియేట్ అధ్యక్షుడిగా బీరం శ్రీధర్, ఉపాధ్యక్షులుగా ఎన్ పి నరసింహారావు, ఎన్. జోషి కే. బాలరాజు, బి. సత్తయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శిలుగా వై భాస్కర్ రెడ్డి వై సురేష్ బాబు, కాటం క్రాంతి గౌడ్, జి. శ్రీధర్ నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రట రీలుగా కే. సాయికిరణ్, ఎం. ఇంద్రసేనారెడ్డి,జి. వెంకటేష్, సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా మిట్ట రామ్మోహన్, ఆఫీస్ కార్యదర్శిగా ఎస్ జె ఎస్ నాయుడు కిషోర్, కల్చరల్ సెక్రటరీగా దిలీప్ రాజన్, పబ్లిసిటీ సెక్రటరీగా ఆకాష్, కార్యవర్గ సభ్యులుగా వి. రాజు గౌడ్, కే. సత్యనారాయణ, ఆర్. సంతోష, వెంకటేశ్వర్లు, వి. సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా వనస్థలిపురం నివాసుల సంక్షేమం కోసంశక్తి ఉంచన లేకుండా పనిచేస్తామని వెల్లడించారు. తమ ఎన్నికకు సహకరించిన కాలనీ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరకొండలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అన్నదానం

### సాయి తేజ జన్మదినం సందర్భంగా అన్నదానం చేసిన తల్లిదండ్రులు



దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ :ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో గొప్ప విషయం అని లయ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శిరందాసు శివ పార్వతి- సుదర్శన్ ల కుమారుడు సాయి తేజ జన్మదిన సందర్భంగా దేవరకొండ పట్టణంలో ని స్థానిక బస్టాండ్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయి తేజ జన్మదిన సందర్భంగా మహా అన్నదాన నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని ఆమె తెలిపారు. సందర్భం ఏదైనా పదిమందికి అన్నదానం చేయడం గొప్ప విషయం అని ఆమె తెలిపారు. ంగా బస్టాండ్ సెంటర్లో దాదాపు 120 మందికి అన్నదానం చేశామని వారి యొక్క ఆకలి తీర్చే భాగ్యం తమకు వచ్చినందుకు సమయంతో సంతోషిస్తున్నామని వారందరి ఆశీస్సు లు సాయి తేజపై ఉండాలని ఆమె కోరారు. రానున్న రోజులలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర మరిన్ని కార్యక్రమాలను చేపట్టబోతుందని ఆ కార్యక్రమాలు ప్రజల కోసమే నిర్వహిస్తామని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చార్టెడ్ ప్రెసిడెంట్ ఉన్న శైలజ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ శ్రీరామదాసు సుదర్శన్, అభినవ్ గాజుల, అభిరామ్ ఇడం కొండల్ వనం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..



## మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో హెచ్ ఆర్ డి సి ఎల్ అధికారులతో సమావేశం అయిన..మేయర్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 23 =మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో హెచ్ ఆర్ డి సి ఎల్ అధికారులతో సమావేశం అయిన లిటిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సమావేశంలో ఆర్ సి ఐ %ఇ% రోడ్డు నుండి ఏర్ పోర్టు హెటల్ వరకు ఆరు లైన్ల రోడ్డు పనులను త్వరగా ప్రారంభించడానికి అవసరమైన సూచనలను చేశారు. అనంతరం రోడ్డు యొక్క హద్దులను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ డి సి ఎల్ ఈ ఈ విజయ్ కుమార్, డీఈఈ నర్సింహ రాజు, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వరిధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ హరికృష్ణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 23 చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం, అల్లాపురం,ఎనగంటి తండా, చిన్నకొండూర్, జైకేసారం వరిధాన్యము కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ హరికృష్ణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీఈ,వెంకటేశ్వరరావు, ఏఓ, ముత్యాల నాగరాజు, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్, అధికారులు, రైతులు,నాయకులు, ఐ కె పీ, మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు..